Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 162 | బుధవారం 28 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50



శని, ఆదివారాల్లో

## భారీ వర్షాలు

**అమరావతి, సూర్యవాస్తవం:** నైరుతి బంగాళాఖాతం, ఆగేయ శ్రీలంక భూమధ్యరేఖ భారత మహాసముద్రానికి అనుకుని ఉన్న ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం వల్ల శని, ఆది వారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ తుఫాన్‌కు 'దిత్వా'గా నామకరణం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి అనుకుని ఉన్న దక్షిణకోస్తా తీరాలకు గడిచిన 6 గంటల్లో 15 కిలోమీటర్ల(కిమీ) వేగంతో తుపాన్ కదిలినట్లు తెలిపింది. ట్రింకోమలీ (శ్రీలంక)కు 200కిమీ, పుదుచ్చేరికి 610 కిమీ, చెన్నైకి ఆగేయంగా 700కిమీ దూరంలో కేంద్రీకృతమయినట్లు పేర్కొంది. ఆదివారం తెల్లవారుజాముకి నైరుతి బంగాళాఖాతం తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో శని, ఆదివారాల్లో భారీ వర్షాలు ఉంటాయని ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

అమరావతిలో రూ.260 కోట్లతో..

# శ్రీవారి ఆలయం

- దేవతల రాజధాని అమరావతిలా మన రాష్ట్ర రాజధాని అమరావతి
- ప్రజలందరూ ఆరోగ్యం, సంపద, ఆనందంతో జీవించాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





2 లో

అంతర్జాతీయ డిజిటల్ ముఠా గుట్టు రట్టు..

## 13 మంది అరెస్టు



**భీమవరం టౌన్, సూర్యవాస్తవం:** అంతర్జాతీయ డిజిటల్ ముఠాను పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. మొత్తం 13 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.61,35,231 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను ఎస్పి అద్నాన్ నయీం అస్మి గురువారం విలేకరులకు వెల్లడించారు. భీమవరం టూ టౌన్ పరిధిలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ప్రొఫెసర్‌కు ఈ నెల 17న కొందరు వ్యక్తులు ఫోన్ చేసి అతని బ్యాంకు ఖాతా నుంచి రూ.78.6 లక్షలు మాయం చేశారు. బాధితుని శని, ఆదివారాల్లో భారీ వర్షాలుఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కార్డు డీల్ పద్ధతిలో ముంబైకు చెందిన రహతే జే నయన్ అనే వ్యక్తి కాంబోడియాలో డిజిటల్ నేరాలకు పాల్పడుతున్నాడు. బ్యాంకు ఖాతా వ్యక్తికి ఫోన్ చేసి మాయమాటలతో అతని అకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ చేసి, వాటిని కమిషన్ల పద్ధతిలో ముఠా బ్యాంకు ఖాతాలకు వేస్తారు. వీరు కమిషన్ తీసుకుని మిగిలిన సొమ్మును కంబోడియా వ్యక్తికి జమ

2 లో

అమరావతే

# గ్రోత్ ఇంజన్

- రెండోదశ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించండి
- రాజధానిగా గుర్తించాలని కేంద్రాన్ని కోరతాం
- రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి, సూర్యవాస్తవం:** అమరావతే రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా ఉండాలని, రాజధాని అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో రాజధాని రైతులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని రైతులకు న్యాయం చేయడం తన బాధ్యత అని అన్నారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి ఫలాలను రాజధాని రైతులే ముందు అందుకోవాలని చెప్పారు. రాజధానిలో రెండో విడత ల్యాండ్ పూలింగులో భూములు తీసుకుని అభివృద్ధి చేద్దామని చూస్తున్నామని సిఎం తెలిపారు. తన హయాంలో ఎప్పుడూ భూసేకరణలో ఇబ్బందులు రాలేదన్నారు. భూముల ధరలు పెరగబోతున్నాయని, రిటర్నబుల్ ప్లాట్లను రైతులు అమ్ముకోవద్దని చెప్పారు. కొందరు రైతులు ఎఫ్ఎస్ఐ పెంచాలని కోరుతున్నారని, దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. రైతులు చెప్పే ఏ సమస్యనైనా వీలైనంత వరకు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అందరూ కలిసి కట్టుగా ఉండాలని, ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. రెండో విడత భూ సమీకరణకు పూర్తిగా సహకరిస్తామని ముఖ్యమంత్రితో రైతులు చెప్పినట్లు సిఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సిఎం రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తే తమకు మేలు జరుగుతుందని రైతులు అన్నారు.

2 లో

తిరుపతి లడ్డూపై పదేపదే

## తప్పుడు ప్రచారం

రాజ్యసభ నేత వైవి సుబ్బారెడ్డి



**అమరావతి, సూర్యవాస్తవం:** తిరుపతి లడ్డూ ప్రసాదంపై పదే పదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇకనైనా తప్పుడు ప్రచారాలకు ముగింపు పలకాలని వైసిపి రాజ్యసభ సభ్యులు, టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లడ్డూ ప్రసాదంపై జంతువుల కొవ్వు ఆరోపణలపై సిట్ ఇప్పటి వరకూ స్పష్టత ఇవ్వలేదని అన్నారు. తిరుమల లడ్డూ విషయంలో తాము ఎటువంటి తప్పు చేయలేదని అన్నారు. ప్రసాదాల పరీక్షల విషయంలో పటిష్టమైన వ్యవస్థ ఉన్నప్పుడు కల్తీ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. తమ హయంలో నాలుగు నెయ్యి ట్యాంకర్లను తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. తిరుమలలో

2 లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## సమస్యలపై పోరాటం చేద్దాం

నాయకులతో మాజీ సీఎం జగన్

**పులివెందుల టౌన్, సూర్యవాస్తవం:** వచ్చేది మన ప్రభుత్వమేనని, అందరూ ధైర్యంగా ఉండాలని, సమస్యలపై పోరాటం చేద్దామని నాయకులు, కార్యకర్తలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి భరోసానిచ్చారు. పులివెందుల నియోజకవర్గ వైసిపి ముఖ్య నేతలు గురువారం జగన్‌ను కలిసి నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. జగన్ స్పందిస్తూ.. గ్రామాలలో టిడిపి కూటమి నాయకులు చేస్తున్న ఆగడాలకు ఎవరూ భయపడకూడదని, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానన్నారు. కార్యకర్తలకు ధైర్యాన్ని నింపి పార్టీని బలోపేతం చేయాలని, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని భరోసానిచ్చిరు. ఉదయం 8.30 గంటలకు బెంగళూరుకు వెళ్లాల్సిన జగన్ వాతావరణం అనుకూలించకపోవడంతో ఉదయం 9:30 గంటలకు హెలికాప్టర్‌లో బెంగళూరుకు వెళ్లిపోయారు.



## అంతర్జాతీయ డిజిటల్ ముఠా గుట్టు రట్టు..
# 13 మంది అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)
చేస్తారు. అయితే అదే సాంకేతికతను ఉపయోగించిన పోలీసులు ముఠాలోని 13 మందిని విజయవాడలో అరెస్ట్ చేశారు. మరొకరు పరారీలో ఉన్నారు. వీరి వద్ద నుంచి రూ.42 లక్షలు నగదు, వివిధ బ్యాంక్ ఖాతాల్లో ఉన్న రూ.19,35,231 నగదు సీజ్ చేసినట్లు ఎస్పి తెలిపారు. అంతర్జాతీయ సిమ్ కార్డులతో కూడిన 15 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## అమరావతే
# గ్రోత్ ఇంజన్

(మొదటి పేజీ తరువాయి)
రెండోదశ పూలింగ్‌కు అంగీకరించకపోతే అమరావతి మున్సిపాల్టీగానే మిగిలిపోతుందని ముఖ్యమంత్రి రైతులతో అన్నట్లు సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు, గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర సమస్యలు వినిపించండి**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాష్ట్ర సమస్యలను స్పష్టంగా వినిపించాలని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎంపీలకు సూచించారు. పార్టీ ఎంపీలంతా సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మొంథా తుపాను నష్టపరిహారం త్వరగా రాష్ట్రానికి అందేలా చూడాలని సూచించారు. కృష్ణా - గోదావరి జలాల్లో, గోదావరి ట్రిబ్యునల్, సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రాన్ని ఒప్పించేలా పార్లమెంట్‌లో రాష్ట్ర గొంతుకను వినిపించాలన్నారు. వంశధార - గోదావరి - నల్లమల సాగర్ అనుసంధానం, వెలిగొండ, ఉత్తరాంధ్ర జల ప్రాజెక్టులన్నీ రాష్ట్ర భవిష్యత్‌ని నిర్ణయిస్తాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027లో జాతికి అంకితం చేసేందుకు కేంద్ర సహకారాన్ని కోరాలన్నారు. పత్తి, మొక్కజొన్న, అరటి ధరల పతనం, సిసిఐ నియమాల కారణంగా వచ్చిన సమస్యలను కేంద్రానికి వివరించి రైతులకు ఉపశమనం కల్పించేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్, డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్, వసతులపై కేంద్ర సహాయం సాధించాలని సూచించారు. ఎంఎస్‌ఎంఇ పార్కులు, క్వాంటం వ్యాలీ, ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌కు మద్దతు సాధించేలా ఎంపీలు కృషి చేయాలని ఆదేశించారు. మెట్రో రైల్ ప్రాజెక్టులు, ఎకనామిక్ రీజియన్స్, భోగాపురం ఎయిర్ పోర్టు, విశాఖ రైల్వే జోన్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి అంశాలపై కేంద్రంతో చురుగ్గా చర్చలు జరపాలన్నారు. ఎంపీలు తమ నియోజకవర్గాల్లో పేదల సేవలో వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో ఎంపీలు క్రియాశీలకంగా ఉండాలని సూచించారు. లాజిస్టిక్ కార్పొరేషన్ ద్వారా రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మరో మెట్టుగా ఎస్క్రో అకౌంట్ నిలుస్తుందన్నారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గత పాలకులు మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో కేవలం 42 శాతమే సీట్లు విద్యార్థులకు ఇస్తామన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం 50 శాతం సీట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు.

## తిరుపతి లడ్డూపై పదేపదే
# తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)
ప్లాస్టిక్ వాడకాన్ని కూడా నిషేధించామని అన్నారు. లడ్డూ వివాదంపై టిటిడి ఇవో, సిఎం చంద్రబాబు పరస్పర విరుద్ధ ఆరోపణలు చేశారని, దానిపై ఇప్పటి వరకు సిట్ స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు తప్పుడు ప్రచారం చేసి, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు హయంలో భక్తుల కానుకలను ప్రైవేట్ బ్యాంకులో డిపాజిట్ చేయలేదా? అని ప్రశ్నించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, తమ కుటుంబం ఎవరి వద్ద డబ్బు తీసుకోలేదని తెలిపారు. తాను లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని పేర్కొన్నారు. అలాగే ఎస్ బ్యాంక్‌లో టిటిడి డబ్బు డిపాజిట్లు, శ్రీనివాస సేతు వ్యవహారంపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

## వాహన అద్దె కోసం
# సీల్డ్ టెండర్

**పుట్టపర్తి, సూర్యవాస్తవం:** జిల్లా మహిళా, మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్ స్టాప్ సెంటర్ నకు అద్దె వాహనం కొరకు సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పిడి ప్రమీల ఒక ప్రకటనలో తెలియజేశారు. వన్ స్టాప్ సెంటర్ అవసరాల నిమిత్తం ఒక వాహనాన్ని, బొలెరో తవేరా ,ఈకో వాహనాలకు అవకాశం ఉందని వాహనానికి నెలకు 2500 కిలోమీటర్ల గాను, 37,500 అద్దెకు నడపాల్సి ఉంటుందని, డ్రైవర్ జీతం, ఇందటము ఖర్చులు, ఇన్సూరెన్స్ తదితరు ఖర్చులన్నీ ఇందులోనే ఉంటాయని, సీల్డ్ కొటేషన్లు స్వీకరించడానికి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు అవకాశం ఉందని, ఆసక్తి ఉన్నవారు, ఆ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కి అందజేయాలని కోరారు.

# అమరావతిలోని రూ.260 కోట్లతో..
# శ్రీవారి ఆలయం



**అమరావతి, సూర్యవాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయ రెండవ ప్రాకారం అభివృద్ధి పనులకు గురువారం ఉదయం 11 నుండి 11.30 గంటల నడుమ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ౹౹ శ్రీనారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా భూమిపూజ, అద్వేష్టక శిలేష్టకాన్యాసం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవర్లను వేంచేపు చేశారు. అనంతరం అర్చకులు చతుర్వేద పారాయణం, నివేదనం, దివ్య సమర్పణ, హెూమం, పూర్ణాహుతి, వేదాశీర్వచనం నిర్వహించారు. మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ౹౹ శ్రీనారా చంద్రబాబునాయుడు యాగశాలకు వేంచేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకుల వేద మంత్రాలు, మంళవాయిధ్యాలు, భక్తుల గోవిదంనామస్మరణల నడుమ గౌ౹౹ ముఖ్యమంత్రివర్యులు పునాది రాయి వేయడంతో ఆలయంలో ద్వితీయ మహాప్రాకారము, చతుర్ధ్వార గోపురముల నిర్మాణాము, వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ పవిత్రమైన సంకల్పంతో మన రాజధాని అమరావతిలో తిరుమల తరహాలో శ్రీవేంకటేశ్వర ఆలయాన్ని నిర్మించాలని కృతనిశ్చయంతో పనులకు భూమి పూజ చేశామన్నారు. కృష్ణా నది ఒడ్డున శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తే అదే మనకు శక్తి నిస్తుందన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉండేదో, అదే తరహాలో ఇక్కడ శ్రీవారి ఆలయం ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. శ్రీవారికి అప్రతిష్టపాలు చేసే ఏ పనిని చేయనని, శ్రీవారి సన్నిధిలో ఉన్నపుడు పవిత్రంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా ఓ సామాన్య భక్తునిగా శ్రీవారిని దర్శిస్తున్నానని, గతంలో తప్పు చేసిన వారిని రెండు మూడు తరాల తర్వాత శిక్ష అనుభవించేవారని, ఇపుడు ఈ జన్మలోనే శ్రీవారు శిక్షిస్తున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్టీఆర్ ఉండగా టిటిడిలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని, తాను ముఖ్యమంత్రిగా స్విమ్స్ లో ప్రాణదానం స్కీం ను ప్రారంభించామన్నారు. 23 క్లైమోర్ బాంబులు పెట్టినా శ్రీవారు ప్రాణభిక్ష పెట్టారన్నారు. అమరావతిలో 25 ఎకరాల్లో రూ.260 కోట్లతో అమరావతిలో శ్రీవారి ఆలయాన్ని పూర్తి చేసే బాధ్యత టిటిడి తీసుకోవాలని కోరారు. ప్రతి మనిషికి ఆరోగ్యం, సంపద, సంతోషం ఉండేలా పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా 29 వేల మంది రైతులు, 33 వేల ఎకరాలను ఇచ్చిన రైతులను అభినందిస్తున్నానన్నారు. అటు తర్వాత, గౌరవ ముఖ్యమంత్రివర్యులు అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ఆలయంలోని ధ్వజస్తంభానికి, నమస్కరించి, స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ గౌ.ముఖ్యమంత్రి శ్రీవారి లడ్డు ప్రసాదాలు అందించి శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు.కంద్ర మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పలువురు టిటిడి బోర్డు సభ్యులు, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో కేవీ మురళీకృష్ణ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పలువురు అర్చకులు, శ్రీవారి సేవకులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సహారా రిఫండ్ ప్రక్రియ ఎందుకు
# ఇంతకాలం పడుతోంది

**డా. ముచ్చుకోట**
**సురేష్ బాబు, 9989988912**

సహారా గ్రూప్ తమ ఆప్షనల్లి ఫుల్లీ కన్వర్టిబుల్ డిబెంచర్లు ద్వారా సేకరించిన నిధులను తిరిగి చెల్లించే విషయంలో ప్రస్తుతం భారత్‌లో సాగుతున్న దీర్ఘకాలిక, సంక్లిష్ట ఆర్థిక వివాదాలలో ఇది అత్యంత ప్రధానమైనది. సుప్రీంకోర్టు అనేకసార్లు జోక్యం చేసుకున్నప్పటికీ, సహారా పథకాలలో ముఖ్యంగా సహకార సంఘాల ద్వారా పెట్టుబడి చేసిన కోట్లాది మంది ప్రజలు తమ డబ్బు ఎప్పుడు వస్తుందో ఇప్పటికీ తెలియక ఆందోళనలో ఉన్నారు. ఈ వివాదం దాదాపు దశాబ్దం క్రితం ప్రారంభమైంది. సహారా గ్రూప్ తమ ఓఎఫ్సిడి లు హైబ్రిడ్ ఇన్‌స్ట్రుమెంట్స్ అని, అవి సెబీ పరిధిలోకి కాకుండా కంపెనీల రిజిస్ట్రార్ పరిధిలోకి వస్తాయని వాదించింది. తాము ఇప్పటికే ఆర్‌ఓసి అనుమతి తీసుకుని, అవసరమైన పత్రాలను సమర్పించి బాండ్లు జారీ చేశామని సహారా పేర్కొంది. కానీ సెబీ దీనిని అంగీకరించలేదు. సహారా కంపెనీలు బాండ్ల జారీని ఆపి, పెట్టుబడిదారులకు డబ్బు తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని సహారా కోర్టులో సవాలు చేయడంతో కేసు చివరకు సుప్రీంకోర్టుకు చేరింది. 2012 జూన్‌లో జరిగిన తుది విచారణ సమయంలో, సహారా 93 శాతం పెట్టుబడిదారులకు ఇప్పటికే చెల్లింపులు పూర్తయ్యాయని, మొత్తం రూ. 23,500 కోట్లు తిరిగి ఇచ్చిందని తెలిపింది. ఇంకా సుమారు రూ. 2,260 కోట్లు మాత్రమే బాకీ ఉన్నాయని, అయితే ఇప్పటికే రూ. 12,000 కోట్లను కోర్టు ఆదేశాల మేరకు జమచేశామని, వడ్డీలతో అది రూ. 16,000 కోట్లకు పెరిగిందని తెలిపింది. 2012 ఆగస్టులో సుప్రీంకోర్టు తుది ఉత్తర్వు ఇచ్చేటప్పటికి మెజారిటీ పెట్టుబడిదారులకు తాము చెల్లింపులు పూర్తి చేశామని, ఇప్పుడే మళ్లీ డబ్బు చెల్లించడం "ఒకే బాధ్యతపై రెండోసారి చెల్లింపు" అవుతుందని సహారా వాదించింది. ఇదిలా ఉండగా, సెబీ 144 కంటే ఎక్కువ పత్రికల్లో నాలుగు సార్లు ప్రకటనలు ఇచ్చి పెట్టుబడిదారులను రిఫండ్ కోసం దరఖాస్తు చేయమని పిలుపునిచ్చింది. అయినప్పటికీ చాలా కొద్ది మంది మాత్రమే ముందుకు వచ్చారు. 2014 అక్టోబరు నాటికి కేవలం 4,600 మంది మాత్రమే రిఫండ్ దరఖాస్తులు చేశారు. సెబీ వద్ద ఉన్న రూ. 16,000 కోట్లలో కేవలం రూ. 64 కోట్లు మాత్రమే తిరిగి చెల్లించగలిగింది.

ఇది రిఫండ్ ప్రక్రియలోని లోపాలపై ప్రశ్నలు రేకెత్తించింది. సహారా మాత్రం తాము చాలా మందికి నేరుగా డబ్బు ఇచ్చేశామని, సెబీ వద్ద ఉన్న రికార్డులు అసంపమని వాదించింది. బ్యూరోక్రసీ కూడా ఈ ప్రక్రియను మరింత క్లిష్టం చేసింది. 2013లో సహారా మూడు కోట్లకుపైగా అప్లికేషన్ ఫారాలు, రెండు కోట్ల రిడంప్షన్ వౌచర్లు ఉన్న 127 లారీలు సెబీ కార్యాలయానికి పంపింది. అయితే అవి కార్యాలయ సమయం తర్వాత రావడంతో సెబీ రెండో విడత డాక్యుమెంట్లను స్వీకరించలేదు. చాలా రికార్డులు అసంపూర్ణంగా ఉండటంతో పెట్టుబడిదారుల నిజమైన వివరాలను నిర్ధారించడం కష్టమైంది. సహారా మాత్రం 95 శాతం పెట్టుబడిదారులకు తాము ఇప్పటికే చెల్లించినట్టు మళ్లీ చెబుతోంది. ఇన్ని సమస్యల మధ్య, ఇటీవల కొంత పురోగతి కనిపించింది. 2023లో సుప్రీంకోర్టు సెబీ సహారా రిఫండ్ అకౌంట్‌లోని రూ. 5,000 కోట్లను సహారా సహకార సంఘాల పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించేందుకు కేంద్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ కు బదిలీ చేయాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నడుస్తున్న ఈ ప్రక్రియలో కొంతమంది పెట్టుబడిదారులు డబ్బు పొందారు. 2025 జూలై నాటికి 27 లక్షల మందికి పైగా పెట్టుబడిదారులకు రూ. 5,000 కోట్లకుపైగా చెల్లించబడింది. అయితే మరో 1.08 కోట్ల మంది ఇంకా వేచి ఉన్నారు.సహారా సహకార సంఘాల పెట్టుబడిదారుల కోసం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. చిన్న పెట్టుబడిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని హామీ ఇచ్చింది. రిఫండ్ ప్రక్రియ క్లిష్టతను దృష్టిలో పెట్టుకుని సుప్రీంకోర్టు గడువును డిసెంబర్ 2025 వరకు పొడిగించింది.

అయితే సమస్య ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. సహారా వివిధ పథకాల ద్వారా సేకరించిన మొత్తం రూ. 25,000 కోట్లకు పైగానే ఉంది. సెబీ వద్ద ఉన్న ఈ నిధుల్లోనూ ఇప్పటి వరకు 20,000 కంటే తక్కువ రిఫండ్ దరఖాస్తులు మాత్రమే అందాయి. అపూర్ణ వివరాలు, ధృవీకరించలేని ఫారాలు, స్పందన రాని పెట్టుబడిదారులు వంటి సమస్యలతో చాలా దరఖాస్తులు మూసివేయబడ్డాయి. దీంతో అసలు పెట్టుబడిదారుల అందరికీ నిజంగా డబ్బు చేరుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సహారా స్థాపకుడు సుబ్రత రాయ్ మరణం తర్వాత, సెబీ వద్ద మిగిలి ఉన్న రూ. 25,000 కోట్ల భవితవ్యంపై ప్రశ్నలు మరింత పెరిగాయి. కొంతమంది పెట్టుబడిదారులు డబ్బు పొందినా, పెద్ద భాగం పెట్టుబడిదారులు ఇప్పటికీ ప్రభుత్వ –కోర్టుల మధ్య జరుగుతున్న నెమ్మదితనపు ప్రక్రియలో ఇరుక్కుపోయారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఈ మొత్తం రిఫండ్ వ్యవస్థను పర్యవేక్షిస్తూనే ఉంది. అయితే ప్రధాన ప్రశ్న మాత్రం అదే ూ మిగిలిన పెట్టుబడిదారుల డబ్బు ఎప్పుడు తిరిగి వస్తుంది?

## చేతనైతే పదవి నుంచి దించు

# మీ బెదిరింపులకు భయపడం

### - దౌర్జన్యాలు, అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటాం

### - 18 నెలలలో ఒక్క ముస్లింకు అయినా పదవి ఇచ్చావా - మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం:** మీ అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలను ప్రశ్నిస్తే తనను మేయర్ పదవి నుండి దించుతా అని బయపెడతావా నీకు చేతనైతే తనను పదవి నుండి దించు అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు మేయర్ మహమ్మద్ వసీం సవాల్ విసిరారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలోనే మాపార్టీకి చెందిన ఇద్దరు, ముగ్గురుతో కుమ్మక్కు అయ్యి తనను దించాలని చూశారని, అతని చేతకాని తనంతో వారి పార్టీ నేతల నుండి చివాట్లు తిన్నా బుద్ధి రాలేదన్నారు. తనకు మేయర్ పదవినీవు ఇవ్వలేదని గుర్తించుకోవాలన్నారు. నగరంలో 48 స్థానాలు వైసీపీ గెలిచి కార్పొరేటర్లు మద్దతుతో నేను మేయర్ అయ్యానన్నారు. అదే విధంగా తన డివిజన్ పరిధిలో రూ.2.46 కోట్ల అభిరుద్ది పనులు చేశానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నా రన్నారు. తన డివిజన్ పరిధిలోనే కాదు అన్ని డివిజన్ల పరిధిలోను కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి మీ వైఫల్యం వల్ల పారిశుధ్యం అద్వాన్నంగా తయారు అయ్యిందని కనీసం ఎంహెచ్ఓ ను కూడా తీసుకురాలేక పోయారని ఆయన విమర్శించారు. తనకు కానీ, మా కార్పొరేటర్లకు కానీ పనులు చేయొద్దని అధికారులకు ఎమ్మెల్యే హుకుం జారీ చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. నగరంలో గతంలోను తిరిగాను, మీ ప్రభుత్వం వచ్చాక కూడా తిరిగానని నీవు ఇక్కడ ఉంటే తెలుస్తుందన్నారు. ప్రతి వారం విజయవాడ వెళ్లి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ను కలుస్తున్నానని చెపుతూ వీకెండ్ ఎమ్మెల్ అని



మీరే ఒప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 18 నెలలలో ఎన్నో సార్లు కలిసినా నీ గురుంచి వారికి తెలిసి పైసా కూడా విడుదల చేయంది నిజం కాదా అని నిలదీశారు. ప్రతిసారి కంపోస్ట్ యార్డ్, ప్రొటాక్షన్ వాల్, అండర్ గ్రౌండ్ లకు అర్జీలు ఇచ్చానంటున్నారని ఎన్ని సార్లు అర్జీలు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా పందుల సమస్య ఎప్పుడూ ఉంటుందని మీరు 18 నెలల కాలంలో పందుల సమస్యకు ఏ ప్రయత్నం చేశారన్నారు. నగరపాలక నిధులతో పనులు చేస్తే అవి కూడా నీ ఖాతాలో వేసుకొంటూ మంచి నీకు చెడు మాకా అన్న విధంగా మాట్లాడటం తగదు అన్నారు. అదే విధంగా తనకు సిగ్గులేదా, మర్యాదగా మాట్లాడు అంటున్నారని ముస్లిం మైనారిటీలు అంటే నీకు అంత చులకనా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వైసీపీ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంలో మేయర్ గా,మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా, వక్స్ బోర్డ్ అధ్యక్షులుగా, ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, 10 మంది మైనార్టీలకు కార్పొరేటర్‌గా అవకాశం కల్పించారని 18 నెలలలో ఒక్క పదవి అయినా మైనార్టీలకు ఇప్పించావా అని ప్రశ్నించారు. అదే విధంగా నగరంలో సోషల్ మీడియా మేధావులంటూ కొందరు ఎమ్మెల్యే మెప్పుకోసం వీడియోలు పెడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్, రహంతుల్లా, వైసీపీ నాయకులు రామచంద్ర, కుళ్ళాయి స్వామి, రియాజ్, కోనా రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్‌కు గురైన

# హర్షవర్ధన్‌ను గొంతు నలిమి హత్య చేశారు

### - కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం:** తలుపుల మండలం గరికపల్లె గ్రామంలో బుధవారం కిడ్నాప్ అయిన బాలుడు హర్షవర్ధన్ హత్య గురైనట్లు పోలీసులు గుర్తించారు. గురువారం కదిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, సిఐ నాగేంద్ర తో కలిసి సంఘటన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గరికపల్లి గ్రామానికి చెందిన చంద్రకళ గంగాధర్ దంపతుల కుమారుడైన 4 సంవత్సరాల హర్షవర్ధన్ మృతదేహాన్ని నంబుల పూలకుంట మండలంలో తెల్లవారు జామున గుర్తించామన్నారు. బుధవారం సాయంత్రం గంగాధర్ చంద్రకళ దంపతులు తలుపుల పోలీస్ స్టేషన్ లో తమ నాలుగు సంవత్సరాల కుమారుడు కనపడడం లేదని ఫిర్యాదు చేయడం జరిగిందని వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 66/2025 కింద కేసు నమోదు చేశామన్నారు. కిడ్నాప్ గురైన బాలుడు కోసం వెంటనే ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టామన్నారు. తెల్లవారుజామున నంబుల పూలకుంట మండలంలో బాలుడి మృతదేహాన్ని గుర్తించామన్నారు. ప్రత్యేక క్లూస్ టీంలను కూడా రంగంలోకి దింపామన్నారు. అనంతరం బాలుడు తండ్రి అయిన గంగాధర్ ను విచారించగా అతని బావ మరిది అయిన ప్రసాద్ అనే



వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేశాడన్నారు. ప్రసాద్ అనే వ్యక్తి హర్షవర్ధన్‌కు స్వయాన మేనమామ అవుతాడన్నారు. ప్రసాద్‌కు 12 సంవత్సరాల కుమారుడు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ ఉన్నాడని తాము కూడా అతనికి ఆర్థిక సాయం చేసినట్లు గంగాధర్ తెలిపాడన్నారు. ప్రసాద్ తరచూ గరికపల్లికి రావడంతో పాటు హర్షవర్ధన్ చదువుకుంటూ ఉన్న అంగన్వాడి సెంటర్ కు వెళ్లి వచ్చేవాడన్నారు. దీంతోపాటు అతని చెల్లెలైన చంద్రకళతో కూడా అతనికి మనస్పర్ధలు ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలో అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. కిడ్నాప్ కేసును మర్డర్ కేసుగా మార్పు చేస్తూ కేసు నమోదు నమోదు చేసామన్నారు. పిల్లలను అంగన్ వాడి కేంద్రాలు మరియు స్కూళ్ల నుండి గుర్తుతెలియని తెలియని వ్యక్తులు తీసుకెళ్లడం, పిల్లలు బయట ఆడుకుంటున్నారని అనుకుని ఉండకుండా పిల్లల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

# మహిళల బధ్రతపై అవగాహన

### - శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చు - సిఐ టి.నరసింహులు

**వేంపల్లె - సూర్య వాస్తవం:** మహిళల బధ్రతపై వేంపల్లె సీఐ టి.నరసింహులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పోలిస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో మహిళా బధ్రత, పోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్లైన్ బధ్రత విషయాలు, వచ్చే ప్రమాదాలను గుర్తించడం, అనుమానస్పద లింక్ లు, అనుచితమైన సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలిస్ సిబ్బందికి



తెలియజేయాలని కోరారు. అలాగే చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంతో అవసరమన్నారు. పోలిస్ విభాగం తరుపున మహిళలకు ఎల్లవేళలా రక్షణ అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చని, ఇది మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పాదయాత్రకు స్వాగతం



**పులివెందుల - సూర్య వాస్తవం:** తెలంగాణాలోని జోగులాంభ శక్తిపీఠం నుంచి అమ్మవారి ఆశీస్సులతో మొదలైన ఇద్దరు అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర గురువారం లింగాల మండలం రామట్లపల్లె గ్రామానికి చేరుకుంది. అంబకపల్లె అవులస్వామీ బృందం శబరిమల మహా పాదయాత్ర చేపట్టింది. రామట్లపల్లె వైఎస్ఆర్సిపి సర్పంచ్ ఇరికిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి అయ్యప్పల మహా పాదయాత్ర గురుస్వామినీ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహా పాదయాత్ర స్వాములకు బిక్ష ఏర్పాటు చేసారు. నెల రోజుల కు పైగా అత్యంత భక్తి శ్రద్ధలతో సాగే మహా పాదయాత్రలో ఉన్న గురుస్వాముల నుంచి వైఎస్ఆర్సిపి సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామట్లపల్లె గ్రామ అయ్యప్ప బృందం పాల్గొనారు.

## శ్రీజన్ అభియాన్ కమిటీకు డీసీసీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు ఇచ్చిన క్రాంతి నాయుడు

- జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఇంకా కృషి చేస్తాం
- ఇంత వరకు చేసిన కార్యక్రమాలు వివరించిన క్రాంతి నాయుడు



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీజన్ అభియాన్ సంఘటన్ లో భాగంగా పత్తికొండ నియోజకవర్గం విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ యోగేష్ గారు, పీసీసీ అబ్జర్వర్ సాకే శంకర్ కు పత్తికొండ నియోజకవర్గ పరిధిలో చేసిన కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్ష పదవి వస్తే ఎలా పత్తికొండ మరియు కర్నూలు జిల్లా అభివృద్ధి చేస్తాం అని వివరించిన పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ. జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలు అయినటువంటి వలసలు, విద్య, వైద్య, ఉపాధి సమస్యల పైన పూర్తి స్థాయి వివరణ ఇచ్చి ఎలా అభివృద్ధి చేస్తాం అని క్రాంతి నాయుడు ఏఐసీసీ నాయకులకు నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విచ్చేసిన అబ్జర్వర్లకు డీసీసీ అధ్యక్ష అప్లికేషన్ అందజేసి యువతకు అవకాశం ఇవ్వాలి అని కమిటీను కోరిన క్రాంతి నాయుడు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా, నియోజకవర్గ కోఆర్డినేటర్ల హాజరు అయ్యారు.

## సర్పంచుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గాండ్లపెంట - సూర్య వాస్తవం:** మండలంలోని గాజులవారిపల్లిలో గురువారం సర్పంచులు బి.శాంతమ్మ, శివప్ప నాయుడు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారి వైద్య బృందం విచ్చేసి రోగులను పరీక్షించారు. ఈ వైద్య శిబిరానికి వంద మంది ఓపి రసీదులు పొందారు మరియు తొమ్మిది మందిని వారి చికిత్సలు నిమిత్తం తిరుపతికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు బి శాంతమ్మ, శివప్ప నాయుడు, సర్పంచ్ కుమారుడు సుధాకర్ నాయక్, ఆంజనేయులు నాయక్, వైద్య బృందం ప్రజలు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్యాయత్నం

**మదనపల్లి - సూర్య వాస్తవం:** మదనపల్లె లో ఓ యువతీ కుటుంబ కలహాల కారణంగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చేరింది. గురువారం చోటు చేసుకున్న ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక చంద్రకాలనీలో నివాసముంటున్న షంషీర్ భార్య రుబియా కుటుంబ సమస్యలపై ఇంట్లో గొడవపడింది. దంపతులిద్దరూ మాటా,



మాటా అనుకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రుబియా ఇంట్లో నే మోల్డింగ్ కమ్మీ కి ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రూయాకు రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించిన స్థలం ఆకస్మిక తనిఖీ

**- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** రాయచోటిలో నూతనంగా నిర్మించబోతున్న ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించబడిన స్థలాన్ని గురువారం ఉదయం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ రెవెన్యూ సిబ్బందికి ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించిన స్థలము మరియు ఇతర అంశాల పై తగు సూచనలు చేశారు.

## ప్రారంభమైన దత్త నవరాత్రి ఉత్సవాలు



**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలోని దత్త మహాయోగ పీఠంలో గురువారం దత్త నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వస్తి పుణ్యాహవచనం, ఋత్విగివరణం మంటపరాధన, గణపతి, నవగ్రహ పూజలు, కళషస్థాపన, దత్త పాదుకలకు రుద్రాభిషేకం,ప్రాసన రక్షబంధన, పంగవ్య మేళన పీఠాధిపతి సురేంద్ర మహారాజ్ నిర్వహించారు. దత్త అష్టోత్తర శతనామవాళి,పుష్ప అర్చన చేశారు. అనంతరం గణపతి, దత్తమాల మూల మంత్ర హెూమాలు పీఠాధిపతి నిర్వహించారు. మహా మంగళ హారతి గావించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.



## అంగన్వాడీలపై పనిభారం తగ్గించాలి

**- సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర**



**పత్తికొండ - సూర్య వాస్తవం:** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం ఆదోనిలో శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమానికి పత్తికొండ ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లు వెళ్తున్న దృష్ట్యా పత్తికొండ సి డిపిఓ లలితకు సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర ఆధ్వర్యంలో అనుమతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని 26000 గౌరవ వేతనం ఇవ్వాలని టుజీ సిమ్ముల స్థానంలో ఫైవ్ జి ట్యాబులను ఇవ్వాలని ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను అంగనవాడి టీచర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాల్, అంగన్వాడి టీచర్లు సోమేశ్వరి, సాజియా, కృపమ్మ, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి పైప్లైన్ లీకేజ్

**వేంపల్లి - సూర్య వాస్తవం:** స్థానిక వేంపల్లి మండలంలోని రాజా తోట యందు మంచినీటి పైప్లైన్ లీకేజీ కారణంగా ప్రాంతంలో మీరు వృధాగా పోతున్నది అని ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. ఈ మంచినీటి పైపులను సంబంధిత అధికారులు సరిత గతన పరిష్కారం మార్గం చూపాలని ప్రజలు పేర్కొన్నారు.



### సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలలో

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్... రైతుల నుండి ధాన్యం సేకరణ, ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, గ్రామ మరియు వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా సిటిజన్ సర్వే, సంక్షేమ హాస్టళ్లలో పారిశుధ్యం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... జిల్లాలలో గంజాయి ఉత్పత్తిదారులు మరియు సరఫరా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది ద్వారా ప్రజలందరికీ ఈ కేవైసీ సర్వే నిర్వహించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో కమ్యూనిటీ శానిటేషన్ సెంటర్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శాంతి భద్రతలకు

# విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- ప్రజల సంరక్షణ పోలీసుల బాధ్యత
- ఈవిటీజింగ్, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ చట్టా రీత్యా నేరం
- పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించిన పట్టణ సీఐ వేంకట చలపతి





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రజల సంరక్షణ పోలీసుల బాధ్యత అని అన్నారు. సిఐ.వెంకటాచలపతి. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాలు మేరకు, డీఎస్పీ కృష్ణ మోహన్ సూచనల మేరకు రాయచోటి పట్టణంలో కొత్తపేట, జగదంబ సెంటర్ మదనపల్లె రోడ్డు, శివాలయం సర్కిల్ మీదగా, నేతాజీ కూడలి, బస్టాండ్ కూడలి వరకు పట్టణ ఎస్ఐ విష్ణువర్ధన్, పోలీసు సిబ్బందితో కలిసి పట్టణ సీఐ వేంకటా చలపతి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ర్యాస్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, పాఠశాలల, కాలేజీలు వద్ద ఈవిటిజింగ్, వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులు చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణా దారులు ఫుట్ పాత్‌లపై దుకాణాలు, దుకాణాలు సామగ్రిలను ఉంచడం ఇబ్బందులు పడుతున్నారని, పాదచారులకు సమస్యలు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.

### సమయపాలన పాటించని

# సచివాలయం ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

**- సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూరాజుగారిపల్లి గ్రామ సచివాలయంలో సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక సచివాలయం ఎదుట గ్రామ ప్రజలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి దూరంగా ఉండటంతో గ్రామ ప్రజలు వారి అవసరాల కోసం సచివాలయం వద్దకు వచ్చిన సిబ్బంది సమయానికి రాకపోవడం వచ్చిన కంప్యూటర్ ప్రింటర్ నెట్వర్క్ పనిచేయలేదని కారణాలతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అలాగే డిజిటల్ అసిస్టెంట్ ప్రభుత్వ రుసుము 50 నుండి 60 రూపాయలు ఉంటే అతను మాత్రం ఒక్కొక్క దరఖాస్తుదారుని దగ్గర నుండి 300 నుండి 500 రూపాయలు వసూలు చేస్తున్నాడు అని తెలిపారు. ఈ వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి చర్య తీసుకుని సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రజలకు సేవలు అందించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ నాయకులు వెంకటరమణ, శివ శంకర్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా టీడీపీ ప్రభుత్వం

## - వై.నాగేశ్వరరావు యాదవ్ డిసిఎం ఎస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు





**ప్యాపిలి – సూర్య వాస్తవం:** ప్యాపిలి మండలం చంద్ర పల్లె జన్మించిన గ్రామంలో గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు దామోదర్ నాయుడు,మాజీ ఎంపీటీసీ రామయ్య,మాజీ సర్పంచ్ ఆదినారాయణ,బోయ రామకృష్ణ, బోయ వెంకట్రాముడు,మద్దికేర రవి, రామ్మోహన్, సుంకన్న,ఫీల్డ్ అసిస్టెంట్ సందీప్,నరేష్ కుమార్, బి.రామ్మోహన్, పంచ లింగేశ్వర వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ ఏఈఓ మధు సచివాలయం అగ్రికల్చర్ మజీద్ ప్రకృతి వ్యవసాయం కన్వీనర్లు గ్రామ నాయకులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు,నేటి నుండి ఈ నెల 29 వరకు వ్యవసాయ అధికారులు ప్రతి రైతు ఇంటికి స్వయంగా వెళ్లి రైతుల సమాచారాన్ని సేకరించడంతో పాటు, వారికి పలు ముఖ్య సూచనలు రైతులకు అవగాహన, పంటల మార్పిడి వ్యవసాయ అధికారులు రైతులను సాంప్రదాయంగా వస్తున్న పంటల సాగును కాకుండా, నూతన, లాభదాయకమైన పంటల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించి, సిద్ధం చేయనున్నారు. మార్కెట్ ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, దానికి అనుగుణంగా పంట మార్పిడి చేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తారు. దీంతో పాటుగా, పంటల సాగులో ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించడం వంటి వాటిపై కూడా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. పంచ సూత్రాల అమలు రానున్న ఐదు సంవత్సరాల లో రైతును రాజును చేసే విధానంలో ముఖ్యమైన ఐదు విధానాలను అమలు చేయడం జరుగుతుంది. 1. నీటి భద్రత 2. డిమాండ్ ఆధారిత పంటలు 3. అగ్రిటెక్ 4. ఫుడ్ ప్రాసెసింగ 5. ప్రభుత్వం నుండి మద్దతు పై ఐదు విధానాల ద్వారా రైతులను మార్చే విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రైతు సేవ కేంద్రంలో పనిచేసే అగ్రికల్చర్ అసిస్టెంట్‌తో పాటు ఆరుగురు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి రైతుల సమాచారాన్ని సేకరిస్తారు. అలాగే, 'పంచ సూత్రాల' అమలుపై రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ అధికారులను కూడా భాగస్వామ్యం చేసింది. ఈ అధికారులు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేలా తగిన సూచనలు చేయనున్నారు. ప్రతి మూడు కుటుంబాలను ఒక క్లస్టర్‌గా విభజించి.. ఒక్కొక్క బృందం రోజుకు 30 క్లస్టర్లు (90 గృహాలు) సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబర్ 24 నుంచి 29 వరకు అధికారుల బృందాలు రైతుల ఇళ్లకు వెళ్లి సీఎం సందేశ లేఖ, కరపత్రం అందజేస్తారు. ఏపీఏఐఎంఎస్ యాప్ వినియోగంపై అన్నదాతలకు అవగాహన కల్పిస్తారు. ఈ క్రమంలో రైతుల నుంచి సూచనలు, ఫిర్యాదులు అధికారులు స్వీకరిస్తారు. రైతన్న మీకోసం కార్యక్రమం పూర్తయ్యాక నవంబర్ 30న సమావేశాలు నిర్వహిస్తారు. రైతుల ఇళ్లకు వెళ్లి వారి వద్ద నుంచి సేకరించిన ఫిర్యాదులు, సూచనలకు సంబంధించిన డేటాను సమీకరించి డిసెంబరు 2 వరకు విశ్లేషిస్తారు. డిసెంబర్ 3 న 2026 - 27 సంవత్సరానికిగానూ కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడానికి ప్రతి రైతుసేవా కేంద్రంలో చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ముగింపులో, డిసెంబర్ మూడవ తేదీన ప్రతి రైతు సేవ కేంద్రంలో వర్క్‌షాప్ నిర్వహించి, ఖరీఫ్, రబీ పంటల సాగుపై రైతులకు అవసరమైన సూచనలను అధికారులు చేయనున్నారు.రైతులు,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సాయినాధునికి విశేష పూజలు

## - ఆలయ ప్రాంగణం దీపాలంకరణ - ఆలయ అభివృద్ధికి సహకరించండి : చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు మొట్టమొదటగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయినాధునికి విశేష పూజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణం దీపాలంకరణలతో మొ క్కులు చెల్లించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయదారులచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయినాధునికి కాకడ హారతి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయము సాయంకాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు అందుకుంటున్నారని, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు. **ఆలయ అభివృద్ధికి సహకరించండి:** ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా మీ కోసంలో మండల ప్రత్యేక అధికారి పి.రమాదేవి,

# వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల మండలం లోని రాగిమానుపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల మండల ప్రత్యేక అధికారి పి రమాదేవి, మండల వ్యవసాయ చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను ఈస్తూ పంచ సూత్రాలని ప్రవేశపెట్టింది ఇందులో భాగంగా ప్రతి ఎకరాకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు అధిక ప్రాధాన్యత, సాగుకు టెక్నాలజీ జోడింపు మరియు ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యత, రైతులు పండించే వివిధ రకాల

పంటల ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడం ప్రాధాన్యతగా తీసుకోవడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాముఖ్యత కల్పిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నాము అదేవిధంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతుల గడపగడపకు వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా రైతులకు వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల పథకాలు గురించి క్లుప్తంగా వివరించడం జరుగుతుంది. రైతులు, వ్యవసాయ అసిస్టెంట్ శివ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మాబున్ని తదితరులు పాల్గొన్నారు.

## డి ఎమ్ డబ్ల్యూ ఓ ను కలిసిన జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లాహ్



**పులివెందుల – సూర్య వాస్తవం:** ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల అనుసారంగా పులివెందులలోని ప్రతి మసీదు ఆస్తులను వక్ఫ్ బోర్డ్‌లో భద్రపరుచుకొనే ప్రక్రియను డిఎండబ్ల్యూ తో భేటీ అయ్యారు.. పులివెందుల మసీద్ ధర్మకర్తలు మరియు ధర్మ పండితులు గురువారం కలెక్టర్ ఆఫీసులో ఉన్న హౌస్ బోర్డ్ ఆఫీసు పోయి డి ఎండబ్ల్యూ ని మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సత్కరించారు. పులివెందుల నియోజకవర్గంలోని ఎన్ని మసీదులు బాక్స్ బోర్డ్ లో రిజిస్టర్ అయినాయి ఇంకా ఎన్ని బ్యాలెన్స్ ఉన్నాయి మసీదు స్థలాలు రిజిస్టర్ అయినాయా లేదా ఒకసారి వివరించాలని కోరారు. అందుకు సానుకూలంగా డిఎండబ్ల్యూ మంచి స్పందనతో అన్ని వివరాలు తెలుపుతూ ప్రతి ముస్లిం సోదరుడు తమ యొక్క మాసీదు స్థలాలను వక్ఫ్ బోర్డులో రిజిస్టర్ చేయించి భద్రపరుచుకోవాలని కోరారు.. తథాంతరం వక్ఫ బోర్డ్ ఇన్స్పెక్టర్ వసీం తో మాట్లాడుతూ ఇమామ్ మౌజన్ లకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం కొత్తవి విడుదల చేసే పక్రియను పై అధికారుల దృష్టికి తీసుకొని పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం మౌలానా, అబ్దుల్లా మౌలానా ఆఫీస్ రజాక్ సాబ్ పట్టణ ముస్లిం వైసీపీ అధ్యక్షుడు షబ్బీర్ ఇలియాజ్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

### - కరస్పాండెంట్ బి.ఎస్.రమణారెడ్డి

### పుట్టినరోజు భవన నిర్మాణం కొరకు 25 వేలు విరాళం



**వేంపల్లి – సూర్య వాస్తవం:** విద్యార్థులు బాగా చదువుకుని దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత సమాజంలోని ఆపన్నులకు సహాయం చేయాలని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని పులివెందులకు చెందిన స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు మొమ్మెల రాజుకి స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణం కొరకై 25 వేల రూపాయల విరాళాన్ని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అందించారు. రక్తం అవసరమైన వారికి రక్తాన్ని సేకరించడంలోనూ, పేద విద్యార్థులకు ఏపీఆర్జేసీ పాలిసెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం, కోవిడ్ లాంటి విపత్తుల వేళ తన టీం సహాయంతో సేవలందించడంలోనూ రాజు బృందం విశేష కృషి చేశారని రమణారెడ్డి అన్నారు.రాజు లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సమాజ సేవకు నడుం బిగించాలని పిల్లలకు ఉద్బోధించారు. రాజును దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి సతీమణి విజయలక్ష్మి, మిత్రులు గుజ్జల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందము, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జార్ఖండ్ యువకుడు మదనపల్లిలో ఆత్మహత్య



**మదనపల్లె – సూర్య వాస్తవం:** మదనపల్లె మండలంలో జార?ండ్ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన గురువారం వెలుగు చూసింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు.. జార్ఖండ్ రాష్ట్రం, హుస్సేన్ బాద్ జిల్లా, జామియా గ్రామానికి చెందిన రాంప్రీత్ వార్ కుమారుడు మోతిరావ్ వార్ (23) రాజంపేటకు చెందిన సెంట్రింగ్ మేస్త్రి శ్రీనివాసులు దగ్గర పని చేస్తున్నాడు. ఈ క్రమంలో మోతిరావ్ వార్ పోతుబోలు వద్ద ఓ ఇంటిపని చేస్తూ అక్కడ బస చేస్తున్నాడు. అయితే ఆ యువకుడికి ఏమి కష్టం వచ్చిందో ఏమో, అసలు ఏమి జరిగిందో తెలియదు కానీ పోతబోలు గ్రామం, కురవపల్లి సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## మరింత ఉత్సాహంగా పని చేయండి రానున్నవి మన రోజులే

**- పులివెందులలో ముగిసిన జగన్ మూడు రోజుల పర్యటన**



**పులివెందుల – సూర్య వాస్తవం:** పార్టీ శ్రేణులు నాయకులు ఎవరు అధైర్యపడవద్దని, మరింత ఉత్సాహంగా పనిచేస్తే రానున్న రోజులు మనవేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో మూడు రోజుల జగన్మోహన్ రెడ్డి పర్యటన గురువారం ముగియగా మూడు రోజులపాటు సొంత జిల్లా, నియోజకవర్గ ప్రజలతో ప్రజా దర్బార్ కార్యక్రమాలు, నియోజకవర్గంలో రైతాంగ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతాంగానికి సంక్షేమన్నదించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొంటూ రైతాంగానికి భరోసా కల్పించారు అదేవిధంగా పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాలలో భాగంగా పార్టీ శ్రేణులను కార్యకర్తలను మరియు అభిమానులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుండి వెనుతులను స్వీకరించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా పులివెందుల నియోజకవర్గంలో అడుగడుగునా పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు.



## 50% సబ్సిడీతో పశువుల దాణా పంపిణీ




**గాండ్లపెంట – సూర్య వాస్తవం:** మండల కేంద్రంలోని పశువైద్యశాలలో ఈరోజు 50% సబ్సిడీతో పశువుల దాణా పంపిణీ చేశారు. 100 బ్యాగులను ఒక్కొక్కటి కేవలం 555 రూపాయలతో వంద మంది రైతులకు 50% సబ్సిడీతో పశువైద్యశాలలో మండల పశు వైద్యాధికారి చెన్నకేశవులు నాయక్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా 50% సబ్సిడీతో పశువుల దాణా పంపిణీ చేయడం మంచి అవకాశం అని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చెన్నకేశవులు నాయక్, మండల టిడిపి నాయకుడు అక్రమ్ భాష, మండల బిజెపి నాయకులు వెంకటేష్ నాయక్, సర్పంచ్ శివప్ప నాయుడు, చిన్నోడు, కృష్ణా నాయక్ ,మండల సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంప్



**గుడుపల్లి – సూర్య వాస్తవం:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారం రోజులపాటు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నారు. కుప్పం కు చెందిన జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఎల్ బి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లతో కలిసి గుడిపల్లి మండల పరిధిలోని శెట్టిపల్లిలో క్యాంపు నిర్వహిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి చిదంబరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువారం శెట్టిపల్లి జడ్పీ హైస్కూల్ మైదానంలో క్యాంపును ప్రారంభించారు.పాఠశాల ఆవరణలోని చెట్లకు పెయింట్తో అందమైన బొమ్మలను వేయించినట్లు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎల్.బి ప్రదీప్ కుమార్, తెలిపారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు వివిధ రకాల సృజనాత్మక నైపుణ్యంతో కూడిన చిత్రాలను వేయడానికి గల మెలకువలను నేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎల్లప్ప, పాఠశాల ఇన్చార్జి హెడ్ మాస్టర్ మోహన్, పంచాయతీ సెక్రటరీ దేవేంద్ర,, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణమూర్తి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఏ చంద్రబాబు, డాక్టర్ జి నాగరాజు, ఎల్లప్ప, సి శ్రీనివాసులు, బాలకృష్ణ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొని మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అరటి రైతులపై జగన్ 'మొసలి కన్నీరు

**- పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్**





**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల ఎమ్మెల్యే జగన్అరటి రైతుల కష్టాలపై చూపుతున్న ప్రేమ అంతా కపటం, మొసలి కన్నీరు మాత్రమేనని, ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా ఈ ప్రాంత రైతులను పట్టించుకోలేదని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డిలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం ఉదయం, ఇద్దరు చైర్మన్లు పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పలు అరటి తోటలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో జగన్ మోహన్ రెడ్డిపై విమర్శల దాడి చేశారు. పులివెందుల రైతులే చెబుతున్నారు జగన్ మాటలన్నీ అబద్ధాలే' అని గడ్డం అమర్నాథ్ యాదవ్ లి మాట్లాడుతూ: "పులివెందుల ప్రాంతంలో వేలాది మంది రైతులు అరటి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు. గత ఐదేళ్లుగా వారు ధరలు లేక, పంట నష్టపోయి కుమిలిపోతున్నా, అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఒక్క రోజు కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు. ఇవాళ అధికారం పోయిన తర్వాత, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికి ఆయన అరటి రైతుల వద్దకు వస్తున్నారు. ఆయన చెబుతున్న అరటి ధరలు, హామీలన్నీ నిస్సందేహంగా అబద్ధాలే అని ఈ పులివెందుల ప్రాంత రైతులే ముక్తకంఠంతో అంటున్నారు. రైతులను ఇంత దారుణంగా మోసం చేసిన నాయకుడు చరిత్రలో లేరు.

**రైతులను పావుగా వాడుకుంటున్నారు:** సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి మాట్లాడుతూ: అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజూ రైతుల పట్ల ప్రేమ చూపించని జగన్, ఇప్పుడు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఆయనకు రైతుల కష్టం కంటే, తన రాజకీయ లబ్ధి మాత్రమే ముఖ్యం. అందుకోసమే ఈ ప్రాంత రైతులను కేవలం రాజకీయ పావుగా వాడుకుంటున్నారు. అరటి తోటలను పరిశీలించి నప్పుడు రైతులు పడ్డ కష్టాన్ని, నష్టాన్ని చూసి మా మనసు కలచిపోయింది. ఐదేళ్లు అధికారంలో ఉండి అరటి కొనుగోలుకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం ఆయన నిర్లక్ష్యానికి, కపట ప్రేమకు నిదర్శనం. ఎన్నికల ముందు అరటి ధరలు, కొనుగోలుపై ఆయన చెప్పిన అన్నీ అబద్ధాలేనని నేడు స్పష్టమైంది. రైతులను ఇకనైనా తప్పుదోవ పట్టించడం మానుకోవాలి," అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రాంత రైతులు జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయారని, ఆయన ప్రకటనలు ఇకపై నమ్మే స్థితిలో లేరని వారు స్పష్టం చేశారు.

# ఎఫ్ఎల్ఎన్ బేస్లైన్ టెస్ట్ తనిఖీ

**- ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధనతో ప్రాథమిక విద్య బలోపేతం**
**- విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అవసరం**
**- డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి**





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** సంబేపల్లి మండలం మోటకట్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి (ఎఫ్ ఎల్ ఎన్) బేస్‌లైన్ టెస్ట్ ను గురువారం ఉదయం డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బేస్‌లైన్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పిక్చర్ రీడింగ్, అక్షరాల గుర్తింపు, పదాల పఠనం, పేరాగ్రాఫ్ చదవడం, కథ అవగాహన వంటి అంశాలను పరీక్షిస్తున్నామన్నారు. గణితంలో సంఖ్యల గుర్తింపు, తీసివేత, గుణకం, భాగాకారం వంటి ప్రాథమిక నైపుణ్యాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ పరీక్ష ఫలితాల ద్వారా ప్రతి విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నాడో తెలుసుకోవడంతో పాటు, ఏ పాఠశాలలు, క్లస్టర్లు, జిల్లాలు వెనుకబడి ఉన్నాయో స్పష్టత లభిస్తుందని చెప్పారు. ఈ సమాచారం ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2026 నాటికి ప్రతి విద్యార్థి ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలను సాధించేందుకు రీమిడియల్ బోధన, ప్రత్యేక శిక్షణలు అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు చప్పిడి పద్మజ, చాత్రోపాధ్యాయి నులు షేక్ అతియా, రజియా, సీఆర్‌పీ వసుంధర, ఉపాధ్యాయులు నాగేశ్వర నాయక్, నరసింహులు, నాగ శేషారెడ్డి, గొబ్రే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హెూటళ్లలో జోరుగా సాగుతున్న మద్యం సేవకాలు

**- ఇవి హెూటల్ల లేక మద్యం షాప్ లా..! - చూసి చూడనట్టు సంబంధిత అధికారులు**

**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి లోని పలు హెూటల్లో మద్యం సేవకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని భోజన ప్రీయలు వాపోతున్నారు. రాయచోటి పట్టణ పరిసర ప్రాంతాల్లోని ఏ భోజన హెూటల్లో, సంగటి హెూటల్లో వెళ్లిన గ్లాసుల్లో మందు తప్ప మంచినీరు ఉండదని హెూటల్ కు భోజనం చేసే కోసం వెళ్లే ప్రజలు వాపోతున్నారు. దీంతో భోజనం సంగటి తినేందుకు వెళ్లాలన్న పక్కనే ఉన్న మందుబాబులను చూసి చీ అంటూ వెను తిరుగుతున్నారు. పట్టణ నడిబొడ్డున జిల్లా అధికారులు సంబంధిత అధికారులు ఉన్నప్పటికీ అదే రహదారిన పలుమార్లు తిరుగుతున్నప్పటికీ సంగటి హెూటలలో భోజన హెూటల్లో సాగుతున్న మద్యం సేవకాల తంతును పట్టి పట్టినట్లు వ్యవహారంపై పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులకు హెూటల్లో నుండి మామూలు ఏమైనా





అందుతున్నాయా లేక మద్యం షాపుల వారితో సంబంధాలు ఏర్పాటు చేసుకొని మద్యం అక్కడికే తెప్పించుకుంటూ భోజన హెూటల్లో మద్యం సేవ కాలను కొనసాగిస్తున్నారా అన్న అనుమానాలను రేకెత్తిస్తున్నాయి ఏది ఏమైనా సాధారణ ప్రజలు భోజన హెూటల్లోకి భోజనం సంగటి తినేందుకు వెళ్లాలంటే అక్కడ మందు సేవించే మందుబాబుల గ్లాసుల మందు చూసి వెనతిరిగాల్సిన పరిస్థితి వస్తుందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని హెూటలలో మద్యం సేవించేందుకు సహకరిస్తున్న హెూటళ్లపై దాడులు చేసి హెూటల్లోను సీజ్ చేయడమా వారిపై తగు చర్యలు తీసుకోవడమా వంటివి చేయాల్సిన బాధ్యతలు ఎంతైనా లేకపోలేదు అంటూ రాయచోటి ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి



**నాయుడుపేట - సూర్య వాస్తవం:** మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి వేడుకలు నాయుడుపేట పట్టణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు.మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జర్నలిస్ట్ బషీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నెల్లూరు - సూర్య వాస్తవం:** కావలి పట్టణం జనతా పేటలో నివాసముంటున్న సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రభ కావలి ఇంచార్జ్ ఎస్.కె. బషీర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరామర్శించారు. ఇటీవల బషీర్ తండ్రి ఖాదర్ భాష మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి ఖాదర్ భాషకి నివాళులర్పించారు.కుటుంబసభ్యులు కన్నీటితో తల్లడిల్లుతున్న వేళ, వారిని ఓదార్చి, వారి బాధను పంచుకుంటూ ఎమ్మెల్యే ఎంతో ఆదరణగా మాట్లాడారు. "మీ కుటుంబం ఏ కష్టంలోనైనా నేను మీ పక్కనే ఉంటాను%ౌ% మీకు అవసరం అయితే ఎప్పుడైనా చెప్పండి" అని బషీర్ కుటుంబానికి ధైర్యం నిచ్చారు. ఖాదర్ భాష సేవలు, శ్రమ, కుటుంబంపై ఆయన చూపిన ప్రేమను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఎమ్మెల్యే మాటలు విన్న బషీర్ కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక వార్డు ప్రజలు పాల్గొని కుటుంబానికి అండగా నిలిచారు.



## జీడీ నెల్లూరు ఇన్‌ఛార్జి సీఐగా నిత్య బాబు

**- రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యమన్న సీఐ**

**గంగాధర నెల్లూరు సూర్య వాస్తవం:** :జిడి నెల్లూరు ఇన్చార్జ్ సీఐగా తూర్పు విభాగపు సీఐ గోర్ల నిత్య బాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఇన్చార్జి సీఐ శ్రీనివాసంతి డి సి ఆర్ బి విభాగానికి బదిలీ అయ్యారు, ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమై విలువైన ప్రాణాలను పోగొట్టుకొని కుటుంబమంతా వీధిన పడ్డ సంఘటనలు ఎన్నో జరిగాయని,ప్రమాదాలను నివారించే భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో గ్రామ స్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు,అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు,రాత్రిపూట గస్తీలను ముమ్మరం చేసి దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు,మద్యం తాగి వాహనాలు నడిపి విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని

## పండగలా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు

- మాజీ ఎంపీ నెలవలకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ - శుభాకాంక్షలు తెలుపుటకు పోటెత్తిన నేతలు నాయకులు
- గజ మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు - భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిన మాజీ ఎంపీ నెలవల కుటుంబ సభ్యులు
- పార్టీలకు అతీతంగా శుభాకాంక్షలు అందుకున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం





**నాయుడుపేట - సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు గురువారం నాయుడుపేట పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయన నివాసం వద్ద తెలుగుదేశం, జనసేనతో పాటు వివిధ కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘన సన్మానాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్, షేక్ నజీర్ భాష, నాయుడుపేట మండల ఏఎంసీ డైరెక్టర్ గోనుబాబు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎస్సీ - ఎస్టీ సెల్ అధ్యక్షుడు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పలువురు నేతలు విలేకరులతో మాట్లాడుతూ నెలవల సుబ్రహ్మణ్యం ప్రజాసేవ పట్ల చూపిన అంకితభావాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

వారి మాటల్లో నమ్మకానికి మారుపేరు, రాజకీయ మేధావి, అపర చాణక్యుడు, పేదల పాలిట ఆశాదీపం నెలవల సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పోరాడిన నిజమైన ప్రజానాయకుడు. తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని మా హృదయపూర్వక ఆకాంక్ష అని పేర్కొన్నారు. వేడుకలకు హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కార్యక్రమ స్థలం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఉదయం నుంచి రాత్రి వరకు పలువురు నాయకులు వరుసగా వచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను మరింత విశేషంగా మార్చారు. ప్రజల ఆదరణ, నేతల గౌరవం, అభిమానుల ప్రేమాభిమానాల నడుమ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు నాయుడుపేటలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

## వలస కూలీలకు నేను అండగా ఉంటా

- బాధితులకు ధైర్యం చెప్పిన ఉదయగిరి ఎమ్మెల్యే
- వలస కూలీల దారి ఖర్చుల కోసం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆర్థిక సహాయం





**నెల్లూరు - సూర్య వాసవం:** గట్టుపల్లి - చింతలపాలెం ప్రాంతంలో జరిగిన దారుణ హత్య సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం తిరుగు ప్రయాణంలో 9 వ మైలు సమీపంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేషనల్ హైవే పై జరిగిన మరో విషాదకర ఘటనను గమనించారు.

ఉత్తరాఖండ్ నుంచి వలసవచ్చి జీవనోపాధి కోసం పనిచేస్తున్న 21 మంది కార్మికులలో ఒకరైన దుక్కి రామ్‌రాయ్ ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయ విదారక సంఘటనపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని శ్రద్ధగా పరిశీలించి, ప్రమాదానికి కారణమైన వాహనదారుడిని గుర్తించి పట్టుకునేందుకు తక్షణమే పోలీసు వ్యవస్థకు ఆదేశాలు జారీ చేశారు. నేరస్థుడిని పట్టుకోవడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రమాదంతో ఆందోళనలో ఉన్న మిగతా 20 మందికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం, తాను పూర్తి స్థాయి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారి ప్రయాణం ఆగిపోకుండా, వారు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని తెలిపారు. అతడు మరణించిన దుక్కి రామ్ రాయ్ మృతదేహాన్ని అతని స్వగ్రామానికి పంపేందుకు ప్రభుత్వం మరియు స్థానిక అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేస్తానని ఛేదించారు. వలస కూలీల తక్షణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వారి దారి ఖర్చులకు సాయం చేయడానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కష్ట సమయంలో వారు ఒంటరిగా లేరని, తమకు అన్ని విధాల సహకారం అందుతుందని వారికి భరోసా ఇచ్చారు.

## గుత్తిలో అంబేద్కర్ విగ్రహానికి మరమ్మత్తులు చేయాలని కమిషనర్‌కు వినతిపత్రం

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ వన్నూరు అధ్యక్షతన కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై అధికారులపై కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వార్డు కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుం డా రోడ్డు నిర్మాణ పనులు, నీటి కొళాయి తొలగింపులు చేపడితే ప్రజలకు సమాధానం ఎవరు చెప్పాలని డిఇ హేమచంద్ర పై వై స్ చైర్ పర్సన్ బిందె వరలక్ష్మి,కౌ న్సిలర్లు వరదరాజులు, నజీర్ విరుచుకుపడ్డారు. 25 వార్డులో గత మూడు నెలలుగా డ్రైనేజీ వ్యవస్థ, నీటి కొళాయి మరమ్మత్తులు, విద్యుత్ దీపాలను, వీధుల్లో చెత్త తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని, వెంటనే సమ స్యలను పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ పుట్ట గుంపుల రాణి డిమాండ్ చేశారు.స్థానిక ఎన్టీఆర్ స ర్కిల్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహం శిథిలావస్థలో ఉన్నది, నూతన విగ్రహ ఆవిష్కరణ జరగాలని వారు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కాళీ ప్రదేశాలలో,



రహదారుల ప్రక్కన కంప చెట్లు తొలగించాలని, కుక్కల బెడద, కోతుల బెడద, పందుల బెడద, దోమల నివారణకు త్వరగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. తదనంతరం మున్సిపల్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు మైనుద్దీన్, మేనేజర్ రాంబాబు, కౌన్సిలర్లు రూతమ్మ, నరేష్, అరవింద్, ఫారుక్, వాల్మీకి శివ, రమణ సానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, టి.పి.ఓ మారుతి ప్రసాద్, ఆర్.ఓ.సతీష్ కమలాకర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# నేర నియంత్రణ

# అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి కార్డన్ అండ్ సెర్చ్

## - నెల్లూరు పాలెంలో కార్డన్ సర్చ్ ఆపరేషన్ - జిల్లా యస్.పి. డా.అజిత వేజెండ్ల



**నెల్లూరు - సూర్య వాస్తవం:** సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి, జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నెల్లూరుపాలెం దగ్గర గల టిడ్కో ఇళ్ళ వద్ద కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహణ.జిల్లా యస్.పి.

ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సూచనల మేరకు, ఆత్మకూరు డిఎస్పీ ఆధ్వర్యంలో, ఆత్మకూరు సిఐ ఆద్వర్యంలో, ఎస్సై లు, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 55 మందితో ఆపరేషన్. సరైన పత్రాలు లేని 19 బైకులు, 2 ఆటోలు స్వాధీనం, అనుమానితులను తనిఖీ చేసి, వారి వేలిముద్రల సేకరణ. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ,

శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యం.ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టుటకు,పకడ్బంది చర్యలు. ఈ శోధన ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్ధాలు, మాదక ద్రవ్యాలు గుర్తించి వాటిని స్వాధీన పరుచుకోవడం.నెల్లూరుపాలెం దగ్గర గల టిడ్కో ఇళ్ళలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించిన నెల్లూరు పోలీసులు.చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్ధానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని కోరారు.



# ఇష్టారాజ్యంగా విధులకు హాజరైతే చర్యలు తప్పవు

## - వానవోలు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపాటు

## - పాల్గొన్న టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి



**గోరంట్ల - సూర్య వాస్తవం:** సచివాలయాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు ప్రతిరోజు ఉదయం మీ మీ సచివాలయాల్లో అటెండెన్స్ వేసిన తర్వాతే మీ మీ విధులకు వెళ్లాలని అలా కాకుండా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మండల ఎంపీడీవో కమల భాయ్ సిబ్బందిని ఘాటుగా హెచ్చరించారు, మండలంలోని వానవోలు పంచాయతీ కేంద్రంలోని సచివాలయాలను గురువారం ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అయితే అక్కడ పనిచేస్తున్న దాదాపు 6 మందిలో ఇద్దరకు పైగా సరిగా విధులకు హాజరు కావపోగ అటెన్డెన్స్ నమోదు సైతం సక్రమంగా లేకపోవడంపై ఆమె మండిపడుతూ షోకాసులు జారీ చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం, ఈ నేపధ్యంలో వానవోలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యతను పంపిణీ విధానాన్ని ఆమె పరిశీలించారు. అలాగే ఆ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి పనులను సైతం ఆమె పరివేక్షించారు.

# వేమారెడ్డి విగ్రహానికి విరాళం

## - దేశాయ్ బూదిలి నారాయణరెడ్డి లక్ష్మీ నారాయణమ్మ ల జ్ఞాపకార్థం రూ. 2 లక్షల విరాళం



**గోరంట్ల - సూర్య వాస్తవం:** గోరంట్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి కులస్తుల ఆరాధ్య దైవం వేమారెడ్డి విగ్రహ నిర్మాణానికి తమ వంతు బాధ్యతగా బూదిలి గ్రామానికి చెందిన దేశాయి ఫ్యామిలీ ఆర్థిక సాయం అందజేసి ఆదర్శంగా నిలిచారు. స్వర్గీయ దేశాయి బూదిలి నారాయణరెడ్డి, లక్ష్మీ నారాయణమ్మ ల జ్ఞాపకార్ధం వారి కుమారులు మాజీ ఎంపీటీసీ దేశాయి నాగిరెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి లు వారి సోదరులు దేశాయి చంద్రమోహన్ రెడ్డి, దేశాయ్ విజయ్ సింహ రెడ్డి ల తమ వంతు బాధ్యతగా తల్లిదండ్రుల పేరుతో మండల రెడ్డి సంఘానికి రూ రెండు లక్షల విరాళాన్ని అందజేశారు, ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయ మలుపు వద్ద నూతనంగా నిర్మిస్తున్న వేమారెడ్డి విగ్రహం వద్ద దాతలు తమ ఆర్థిక సహాయాన్ని సంఘ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశాయ్ రాజశేఖర్ రెడ్డి లతోపాటు మండల రెడ్డి సంఘం నాయకులు అశ్వర్థ రెడ్డి, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, నార్సింపల్లి రాజారెడ్డి, రంగారెడ్డి, సమర, నర్సిరెడ్డి, నాగభూషణ్ రెడ్డి సుధాకర్ రెడ్డి, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, చెన్నారెడ్డి, వీరనారాయణ రెడ్డి, మల్లాపల్లి వెంకటరెడ్డి, యుగంధర్ రెడ్డి, బేకరీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**వేమన విగ్రహానికి మాంటిసోరి స్కూల్ హెడ్మాస్టర్ లలితమ్మ రూ .50116 విరాళం:** గోరంట్ల పట్టణం లో ఏర్పాటు చేస్తున్న వేమన విగ్రహ ప్రతిష్ట కోసం పట్టణం లోని న్యూ మాంటిస్సోరి హైస్కూల్ హెడ్ మాస్టర్ వి.లలితమ్మ, కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డిలు 50116 రూపాయలు విరాళంగా నగదును రెడ్డి సంఘం నాయకులకు అందజేశారు, ఈ సందర్భంగా వారికి రెడ్డి సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.



# కూటమి ప్రభుత్వంలోనే వ్యవసాయానికి పెద్ద పీట

## - మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి




**గోరంట్ల - సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వంలోనే వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ రైతులకు సబ్సిడీతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు విత్తనాలు అందించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి తెలిపారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ %ఊ% చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం లోని ఎగువ గంగంపల్లి, దిగువ గంగంపల్లిలి మరియు గంగంపల్లి తాండా గ్రామాలలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపకంగా చేపట్టిన అన్నధాత సుఖీభవ లబ్ధిదారులతో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు, టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి గ్రామాలలో ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల వ్యవసాయ శాఖ అధికారి శివ శంకర్ నాయక్ ,మండల నాయకులు నిమ్మల శ్రీధర్, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగేనాయక్, గంగం పల్లి సుబహన్, రోహిత్, రుద్ర, స్ధానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )